http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 12 జులై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

# శతాబ్దపు క్రీడా సంబంధాలు

- క్రీడలు దేశాల మధ్య శక్తిమంతమైన వారధిగా పనిచేస్తాయన్న ప్రధాని మోదీ
- న్యూజిలాండ్‌తో శతాబ్దపు క్రీడా సంబంధాలను గుర్తు చేసుకున్న ప్రధాని
- ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో కలిసి స్పోర్టింగ్ షోకేస్‌లో పాల్గొన్న మోదీ
- ఆస్ట్రేలియాతోనూ క్రీడా సహకారం కోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్ ప్రారంభం



## తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్

# కారిడార్లు

- హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబయికి బుల్లెట్ ట్రైన్స్ : అశ్వినీ వైష్ణవ్
- హెచ్ఐసీసీలో 'వికసిత్ భారత్-2047లో సాంకేతికతపాత్ర' అంశంపై సదస్సు
- తెలంగాణకు 3 బుల్లెట్ ట్రైన్ కారిడార్లు మంజూరు చేశామన్న అశ్వినీ వైష్ణవ్
- హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబయికి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు

హైదరాబాద్

తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో పనిచేస్తున్నారని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో 'వికసిత్ - మిగతా3లో

## కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ

# సూచనలే పాటిస్తాం



- కిలాడీల కమిటీ సూచనలు పాటించం
- కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం
- ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని వెల్లడి
- గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని వ్యాఖ్య

హైదరాబాద్

కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని, ఆ నివేదిక మేరకే కమిటీ వేసి బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒకవేళ గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరానికి శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ అయితే మేడిగడ్డ వెన్నెముక రేవంత్‌రెడ్డి తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం భారమవుతుందని గతంలోనే ఇంజినీర్లు చెప్పారని, నాడు భారమవుతుందని చెప్పిన ఇంజినీర్లే ఇప్పుడు - మిగతా3లో



## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

- ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

## వియత్నాంలో ఘోర ప్రమాదం..

- ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక...
- 15 మంది మృతి
- వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న స్పీడ్‌బోట్ బోల్తా
- ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం
- ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ.. సహాయక చర్యలు ముమ్మరం





## కేసీఆర్‌కు హరీశ్‌రావు

# ఒక రక్షణ కవచం

- పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది
- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం
- రేవంత్‌రెడ్డి పార్టీ మార్పుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు
- శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి
- నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తాయని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్‌ను మొలకెత్తనివ్వబోనన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా - మిగతా3లో

## తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు

# గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు
- టీజీఆర్‌పీడీసీఎల్‌కు లైసెన్స్‌ను జారీచేసిన విద్యుత్ నియంత్రణ మండలి
- యథావిధిగానే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని కమిషన్ ఆదేశం
- ఆస్తులు, అప్పులు సంస్థకు బదిలీ
- ఎవరికీ నష్టం కలగకుండా తగిన ఏర్పాట్లు
- నాలుగు నెలల తర్వాత వ్యాపార కార్యకలాపాలు



హైదరాబాద్

తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈఆర్‌సీ ఆదేశాలతో రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్?ను యథావిధిగా కొనసాగించాలని, మోటర్లకు మీటర్లు బిగించవద్దు అని కమిషన్ ఆదేశించింది. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మూడో డిస్కం ఆవిర్భవించింది. - మిగతా3లో




## రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి

- రామమందిర నిర్మాణ పనులపై కీలక వ్యాఖ్యల చేసిన కమిటీ ఛైర్మన్
- జులై 30 నాటికి ప్రధాన ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని వెల్లడించిన నృపేంద్ర

## ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్న ఏబీవీపీ
- వీటిపై ఆధారపడి 20 లక్షల మంది విద్యార్థులు చదుకుంటున్నారని వెల్లడి
- ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలు కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపాటు




## న్యూయార్క్‌టైమ్స్ రిపోర్టర్లకుకోర్టు నోటీసులు

కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌పై కథనాలే కారణం

## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

# శతాబ్దపు క్రీడా సంబంధాలు

భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్, ఆస్ట్రేలియాలో 2032 ఒలింపిక్స్ నేపథ్యంలో సహకారం




భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో కలిసి ఆక్లాండ్‌లో జరిగిన 'స్పోర్టింగ్ షోకేస్' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా మోదీ తన క్రీడా దౌత్యానికి మరింత పదునుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఎల్లప్పుడూ బలమైన వారధిగా నిలిచాయి. ఈ ఏడాదితో మన మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి ఒక శతాబ్దం పూర్తవుతోంది. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో కలిసి నేను పాల్గొన్న స్పోర్టింగ్ షోకేస్‌లో అత్యాధునిక క్రీడా ఆవిష్కరణలను చూశాను. టెక్నాలజీ, సృజనాత్మకత క్రీడల భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుతున్నాయో, మన రెండు దేశాలను మరింత దగ్గరికి ఎలా చేరుస్తున్నాయో చూడటం అద్భుతంగా ఉంది" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే తన విస్తృత ప్రయత్నాల్లో భాగంగానే ప్రధాని మోదీ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో క్రీడా సంబంధాలపై దృష్టి సారించారు. మెల్‌బోర్న్‌లోని చారిత్రక క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల వేడుకలో మోదీ పాల్గొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జెసింటా అలన్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ ఆడుతున్న యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా క్రీడా దిగ్గజాలైన స్టీవ్ వా, లీసా స్థలేకర్ వంటి వారు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కలిసి 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను ప్రారంభించారు. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో క్రీడలు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు కీలక స్తంభాలని ఈ రోడ్‌మ్యాప్ నొక్కి చెబుతోంది. భవిష్యత్ దశాబ్దంలో క్రీడా రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని మోదీ అన్నారు. భారత్ 2030లో కామన్వెల్త్ క్రీడలకు, ఆస్ట్రేలియా 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్రీడలు, సంబంధిత పరిశ్రమలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ఇది ఒక సహజమైన అవకాశమని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు మోదీ అభినందనలు తెలిపారు. క్రీడా నైపుణ్యం, యువత భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి



అయోధ్యలోని రామ మందిర ప్రధాన నిర్మాణ పనులు జులై 30 నాటికి పూర్తి కానున్నాయి. ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకుందని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్, ప్రధాని మోదీ మాజీ ముఖ్యకార్యదర్శి నృపేంద్ర మిశ్రా వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు. ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న స్మారక నిర్మాణాల్లో ఎక్కువ భాగం పూర్తయ్యాయని నృపేంద్ర మిశ్రా చెప్పారు. నిరంతరం వెలిగే అఖండ జ్యోతి ఏర్పాటుకు సంబంధించిన పని మాత్రమే మిగిలి ఉందని, మిగతా నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. మరో స్మారక నిర్మాణం కూడా జులై చివరి నాటికి పూర్తవుతుందని, దీంతో ఆలయ ప్రధాన నిర్మాణ కార్యక్రమాలు పూర్తిగా ముగుస్తాయని పేర్కొన్నారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆలయ సముదాయానికి వెలుపల చేపడుతున్న కొన్ని మౌలిక వసతుల పనులు మరికొంత కాలం కొనసాగనున్నాయని మిశ్రా తెలిపారు. సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణాన్ని సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అలాగే ఆలయ సముదాయానికి బయట నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు నవంబర్ లేదా డిసెంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.

**20 గ్యాలరీలతో రామ్ కథా సంగ్రహాలయం**

భక్తులకు శ్రీరాముడి చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో పరిచయం చేసేలా రూపొందిస్తున్న 'రామ్ కథా సంగ్రహాలయ్' పనులపై కూడా మిశ్రా వివరాలు వెల్లడించారు. ఈ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న 20 గ్యాలరీలకు సంబంధించిన కథా రూపకల్పన పూర్తయిందని చెప్పారు. గ్యాలరీల్లో వినియోగించనున్న సాంకేతికత, వీడియో ప్రదర్శనలపై తుది నిర్ణయాలు తీసుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**'నిర్వహణ బాధ్యతలు నా పరిధిలో లేవు'**

ఆలయానికి రోజూ భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తుల నిర్వహణ, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై అడిగిన ప్రశ్నకు నృపేంద్ర మిశ్రా ఈ విధంగా స్పందించారు. ఆలయ నిర్వహణ వ్యవస్థను తాను పరిశీలించలేదని, ఆ బాధ్యత తన పరిధిలోకి రాదని స్పష్టం చేశారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన అనుబంధ ప్రాజెక్టులు కూడా దశలవారీగా పూర్తికానుండటంతో, అయోధ్య రామమందిర సముదాయం మరింత సమగ్ర రూపాన్ని సంతరించుకోనుంది. ఇప్పటికే దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు అయోధ్యకు చేరుకుంటుండగా, పూర్తి స్థాయి అభివృద్ధి అనంతరం భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

**విరాళాల చోరీపై స్పందన**

రామమందిర విరాళాల చోరీ కేసుపై కూడా మిశ్రా స్పందించారు. దీనిని నేను పూర్తిగా కానుకల చోరీకి సంబంధించిన ఘటనగానే భావిస్తున్నా. ఇది మాకు ఒక మచ్చ అని మా కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి పేర్కొన్నారు. ఒక రకంగా చెప్పాలంటే, ఇది తీవ్రమైన అవమానకరమైన విషయం. రామమందిరంలో ఇలాంటి ఘటన జరగడం మనందరికీ సిగ్గుచేటు. ఇది పరిపాలనాపరమైన ఏర్పాట్లకు సంబంధించిన సమస్య. వ్యవస్థను మెరుగుపరుస్తామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని నృపేంద్ర మిశ్రా పేర్కొన్నారు. ఇక అయోధ్య విరాళాల చోరీపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 13న విచారణ చేపట్టనుంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందుకు ఈ వ్యాజ్యం వెళ్లనుంది. మొత్తం రూ.2-3 కోట్లు చోరీ చేసినట్లు సిట్ గుర్తించింది. రామాలయ విరాళాల కౌంటింగ్ కేంద్రాల నుంచి రూ.500 నోట్లతో మొదలుపెట్టి రెండు మూడు నెలల్లోనే ఈ భారీ మొత్తాన్ని దొంగతనం చేసినట్లు తెలిపారు.

# న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకుకోర్టు నోటీసులు



వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ కొత్త విమానం గురించి వార్త రాసినందుకు అమెరికా వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్‌లకు కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. ఖతర్ బహుమతిగా ఇచ్చిన విమానాన్ని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడి అధికారిక విమానంగా మార్చిన సంగతి, వారం రోజుల క్రితమే ఇది అందుబాటులోకి వచ్చిన విషయమూ తెలిసిందే. అయితే ఈ కొత్త విమానంలో భద్రతా వ్యవస్థలను ప్రశ్నిస్తూ న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లు వార్తలు ప్రచురించారు. దీనిపై శుక్రవారం తమ రిపోర్టర్లు జూలియన్ ఈ. బార్న్స్, ఎరిక్ లిప్టన్, టైలర్ పేజర్, ఎరిక్ ష్మిట్లకు నోటీసులు జారీ అయినట్లు న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. రానున్న బుధవారం మాన్‌హాటన్‌లోని ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ముందు సాక్ష్యం ఇవ్వాలన్నది ఈ నోటీసుల సారాంశం. ఫెడరల్ ఏజెంట్లు కొంతమంది జర్నలిస్టుల ఇళ్లకు వెళ్లి మరీ నోటీసులు జారీ చేయడం గమనార్హం.

**ఇదీ నేపథ్యం...**

డొనాల్డ్ ట్రంప్ గత వారం కొత్త ఎయిర్ ఎయిర్ ఫోర్స్‌వన్‌లో టర్కీలో జరిగిన నాటో సదస్సుకు వెళ్లారు. అయితే బుధవారం మాత్రం పాత ఎయిర్ ఫోర్స్--వన్‌లో ఇంగ్లాండ్‌లోని మిల్డెన్ హాల్లో ఉన్న రాయల్ ఎయిర్‌ఫోర్స్ కేంద్రానికి వెళ్లారు. ఆసక్తికరంగా కొత్త విమానమూ అక్కడకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ట్రంప్ కొత్త విమానంలో తిరిగి వచ్చారు. అమెరికా --ఇరాన్‌ల మధ్య కాల్పుల ఒప్పందం విఫలమైన సందర్భంలోనే విమానాల మార్పు జరిగింది. అమెరికా ఇరాన్‌పై దాడులు చేయగా ఇరాన్ మూడు గల్ఫ్ అరబ్ దేశాలపై క్షిపణులు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో 40 కోట్ల డాలర్ల ఖర్చుతో మార్పులుచేర్పులు చేసిన కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ఆధునిక భద్రత వ్యవస్థలు లేవేమో అన్న అనుమానం తో న్యూయార్క్ టైమ్స్ ఒక కథనాన్ని ప్రచురించింది. భద్రతా దళాల సూచనల మేరకు అధ్యక్షుడు పాత విమానంలో వెళ్లారని తెలిపింది. అయితే ట్రంప్ వాటిని ఖండించారు. సైనికులకు కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌ను చూపేందుకే మిల్డెన్‌హాల్‌లో ఆగినట్లు సోషల్ మీడియాలో తెలిపారు. వైట్ హౌస్ కొత్త విమానంలో భద్రతా లోపాలు లేవని స్పష్టం చేసింది. న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకు నోటీసులు జారీ చేసిన విషయంపై శనివారం వరకూ వైట్‌హౌస్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. నేడు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు. నూతన టెక్నాలజీ, సంప్రదాయ వేదికలు ఒకదానికొకటి పోటీ కాదని, అవి పరస్పర పూరకాలు అని రక్షణ మంత్రి తెలిపారు. "ఒక సంప్రదాయ వేదిక కొత్త టెక్నాలజీ లేకుండా బలహీనపడుతుంది, అదే సమయంలో టెక్నాలజీకి ఒక వేదిక అవసరం. అందుకే, రెండు రంగాల్లోనూ రాణిస్తూ, వాటి మధ్య సమతుల్యం పాటించాలనేది భారత విధానం. భవిష్యత్ సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతూనే, మన సంప్రదాయ సామర్థ్యాలను నిరంతరం పదునుపెట్టుకుంటాం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఈ సంకల్పానికి, నిబద్ధతకు ప్రతీక" అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు.. సంప్రదాయ, ఆధునిక సామర్థ్యాలను సమర్థవంతంగా మేళవించగల భారత శక్తిని నిరూపించాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆత్మరక్షణకే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుపై నిర్ణయాత్మకమైన దెబ్బకొట్టి, వారిని పూర్తిగా నిర్మూలించగల సత్తా భారత్‌కు ఉందని ఈ ఆపరేషన్ రుజువు చేసిందని పేర్కొన్నారు. యుద్ధనౌకల నిర్మాణం కేవలం నౌకాదళాన్ని బలోపేతం చేయడమే కాదని, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. భారత్‌ను నౌకా నిర్మాణ రంగంలో గ్లోబల్ హబ్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'పై వేగంగా పనిచేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## వియత్నాంలో ఘోర ప్రమాదం..



వియత్నాంలో భారత పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడి మునిగిపోయింది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో కనీసం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగానే ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓషన్ పెరల్ ఐలాండ్ కంపెనీకి చెందిన 'ఏజీ-26751' అనే పర్యాటక స్పీడ్ బోటులో భారత పర్యాటకులు సిబ్బందితో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఫు క్వాక్ దీవి సమీపంలోని హోన్ మే రుట్ న్గోయి ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో, బలమైన గాలులు మరియు అలల ఉధృతికి పడవ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 21 మందిని రక్షించగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఒక మొబైల్ కంపెనీ తరఫున సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 40 మంది ఉన్నారు. మృతుల్లో మచిలీపట్నంకు చెందిన డిస్ట్రిబ్యూటర్ గిల్లి కిశోర్ భార్య జయశ్రీ, కడపకు చెందిన ముడియం శ్రీధర్ ఉన్నట్లు గుర్తించారు. గిల్లి కిశోర్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. కడపకు చెందిన నయీమ్ అనే డిస్ట్రిబ్యూటర్ ఆ బోటు ఎక్కకపోవడంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మొత్తం ఐదు బోట్లలో పర్యాటకులు విహారానికి వెళ్లగా, అందులో ఒక బోటు ప్రమాదానికి గురైంది. ఈ విషాద ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం తక్షణమే స్పందించింది. ప్రమాదాన్ని ధ్రువీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన కార్యాలయం, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొంది. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీ, హనోయ్‌లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను (084 36 281 7930, 084 91 552 37 14, 084 33 452 0414, 084 91 308 9165) కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## 17 ఏళ్లకే అరుదైన గౌరవం.. 300 మంది అమెరికా నేవీ క్యాడెట్స్‌కు లీడర్‌గా భారత సంతతి విద్యార్థిని

**యూఎస్ నేవీ కెడెట్ ప్రోగ్రాంలో భారత సంతతి యువతికి అరుదైన గౌరవం**

**17 ఏళ్ల రిధి చౌహాన్.. 300 మంది విద్యార్థుల బెటాలియన్‌కు కమాండింగ్ ఆఫీసర్**

**న్యూయార్క్‌లోని హైస్కూల్‌లో అత్యున్నత క్యాడెట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని**

**రాజస్థాన్ మూలాలున్న రిధి.. భవిష్యత్తులో నేవల్ ఆఫీసర్ కావడమే లక్ష్యమని వెల్లడి**

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ యువతి చిన్న వయసులోనే అరుదైన ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. 17 ఏళ్ల రిధి చౌహాన్, న్యూయార్క్‌లోని ఓ హైస్కూల్‌లో నేవీ జూనియర్ రిజర్వ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్ (ఎన్‌జేఆర్‌ఓటీసీ) ప్రోగ్రాంలో అత్యున్నత క్యాడెట్ ర్యాంకును కైవసం చేసుకుంది. సుమారు 300 మంది విద్యార్థులున్న బెటాలియన్‌కు 'బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్'గా బాధ్యతలు చేపట్టింది. క్వీన్స్‌లోని బెంజమిన్ ఎన్. కార్డోజో హైస్కూల్‌లో ఈ గౌరవం దక్కించుకుంది. ఈ ఉన్నత పదవిలో భాగంగా రిధి వారానికి నాలుగు రోజులు తన బెటాలియన్‌లోని క్యాడెట్ల డ్రిల్ ప్రాక్టీస్, శిక్షణ, కార్యకలాపాలు, సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం తరచుగా ఉదయం 7 గంటల కన్నా ముందే పాఠశాలకు చేరుకుంటుంది. యూఎస్ నేవీ సహకారంతో నడిచే ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం. ఈ పదవిని చేపట్టడం ద్వారా ఈ ప్రోగ్రాంలో విద్యార్థి నాయకత్వానికి అత్యున్నత శిఖరానికి చేరినట్లయింది. ఈ స్థాయికి రావడానికి ముందు రిధి అకడమిక్ కమాండర్, స్టెమ్ (ఎస్‌టీఈఎం) కమాండర్, ప్లాటూన్ లీడర్ వంటి పలు కీలక హోదాల్లో సమర్థవంతంగా పనిచేసింది. ఆమె అకడమిక్ కమాండర్‌గా ఉన్నప్పుడు, పాఠశాల బృందం వరుసగా రెండేళ్లు జాతీయ స్థాయి లీడర్‌షిప్ అండ్ అకడమిక్ బౌల్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. స్టెమ్ కమాండర్‌గా, యూనిట్ కోసం మొట్టమొదటి 'సీపెర్చ్' అనే అండర్‌వాటర్ రోబోట్‌ను నిర్మించడంలో క్యాడెట్లకు నాయకత్వం వహించింది. తన పదవీకాలంలో 200 మందికి పైగా తోటి క్యాడెట్లకు మార్గనిర్దేశం చేసింది.

# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సన్నాయినొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. ఆ ఇంజినీర్లను జైలుకు పంపనందువల్లే ఇవాళ ఇలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. . అందుకే మంత్రి పదవి అడుగుతున్నారు : ప్రభుత్వం ముందు రెండు కమిటీలు ఉన్నాయని, ఒకటి కేంద్ర ప్రభుత్వం వేసిందయితే, మరొకటి కిలాడీ కమిటీ. అందులో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల సభ్యులని అన్నారు. బ్యారేజీల పునరుద్ధరణ అంశంలో ఎన్డీఎస్ఏ కమిటీ సూచనలు పాటించాలని నిర్ణయించాలని, కిలాడీల కమిటీ సూచనలు పాటించబోమని స్పష్టం చేశారు. మామ గుడిని మింగితే అల్లుడు గుడిలో లింగాన్ని మింగే రకమని, హరీశ్‌రావు లంచాలు బొక్కారని విమర్శించారు. కమీషన్లు వసూలు చేసిన సంగతి కేసీఆర్‌కు తెలియడం వల్లే ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. అందుకే 3 నెలలు మంత్రి పదవి ఇవ్వాలని హరీశ్‌రావు అడుగుతున్నారని, పాత కమీషన్లు రాబట్టుకునేందుకే మంత్రి పదవి అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

### ఈటల కూడా అందులో చేరారు

ఆంధ్రా వాళ్ల మోచేతి నీళ్లు తాగి బతికే హరీశ్‌రావు బతుకు ఒక బతుకేనా అని నిలదీశారు. గురువు కళ్లలో ఆనందం కోసం నేను నీళ్లు వదిలాను అని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పట్టిసీమ కట్టిందే బీఆర్ఎస్ హయాంలో కదా?, పట్టిసీమ కట్టి 105 టీఎంసీలు తరలించినప్పుడు హరీశ్‌రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.



తెలివి తక్కువ మాటలు, అతితెలివి మాటలు మాట్లాడుతున్నారని, వాళ్లు బందిపోటు దొంగలకంటే ప్రమాదకరమని, ఇప్పుడు ఈటల కూడా అందులో చేరారని అన్నారు నీళ్లను ఎత్తిపోయాలని ఈటల రాజేందర్ కోరుతున్నారని, ప్రాజెక్టులను ఎన్డీఎస్ఏకు అప్పగిస్తామని, నీళ్లు ఎత్తిపోయాలని ఎన్డీఎస్ఏను కోరండని తెలిపారు. మేమయితే నీళ్లు ఎత్తిపోయమని, అలా చేస్తే భద్రాచలం మునుగుతుందని వెల్లడించారు.

### ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతాం

ఎన్డీఎస్ఏ గతంలో ఎన్నడూ క్షేత్రస్థాయిలో పని చేయలేదని బీఆర్ఎస్ చెబుతోందని, 2021 సంవత్సరానికి ముందు ఎన్డీఎస్ఏ క్షేత్ర స్థాయిలో పని చేసేందుకు చట్టం లేదని తెలిపారు. ఆ తరువాత మేడిగడ్డను సందర్శించి అందులో నీటి నిల్వ సాధ్యం కాదని చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీరు నింపకూడదని తెలిపిందని అన్నారు. . ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ అనుమతి మేరకే బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. నీళ్లు పారుతున్నంత మాత్రాన వాటిని వినియోగించుకోలేమని అన్నారు. పారే నీళ్లను వినియోగించుకునేందుకే బ్యారేజీలు నిర్మించారని, ఇప్పుడు బ్యారేజీలే కుంగిపోతే ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతామని ప్రశ్నించారు. మేడిగడ్డలో 5 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీటిని ఎత్తిపోయగలమని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒక వేళ గేట్లు ఎత్తకుండా మూసేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, బ్యారేజీ గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని వెల్లడించారు.

"నీళ్లను ఎత్తిపోయాలని ఈటల రాజేందర్ కోరుతున్నారు. ప్రాజెక్టులను ఎన్డీఎస్ఏకు అప్పగిస్తాం.నీళ్లు ఎత్తిపోయాలని ఎన్డీఎస్ఏను కోరండి. మేం అయితే నీళ్లు ఎత్తిపోయం. అలా చేస్తే భద్రాచలం మునుగుతుంది. కమిటీని ఈటల రాజేందర్ కిలాడీల ఎన్డీఎస్ఏ వద్దకు తీసుకెళ్లి విజ్ఞప్తి చేయండి. గురువు కళ్లలో ఆనందం కోసం నేను నీళ్లు వదిలాను అని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. పట్టిసీమ కట్టిందే బీఆర్ఎస్ హయాంలో పట్టిసీమ కట్టి 105 టీఎంసీలు తరలించినప్పుడు హరీశ్‌రావు గాడిదలు కాస్తున్నారా?. తెలివితక్కువ మాటలు, అతితెలివి మాటలు మాట్లాడుతున్నారు. వాళ్లు బందిపోటు దొంగలకంటే ప్రమాదకరం. ఇప్పుడు ఈటల కూడా చేరారు"

# తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) లైసెన్స్‌ను జారీచేసింది. తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్పీడీసీఎల్)కు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) విద్యుత్ పంపిణీ లైసెన్స్ మంజూరు చేసింది. ఉగాది పర్వదినం అయిన మార్చ్ 19న టీజీఆర్?పీడీసీఎల్ లైసెన్స్ కోసం టీజీఆర్సీకి దరఖాస్తు చేసింది. ఈ లైసెన్స్ దరఖాస్తు పై మే 29న ఈఆర్?సీ బహిరంగ విచారణ నిర్వహించింది. బహరంగ విచారణలో ఈఆర్?సీ రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వినియోగదారుల సంస్థలు, విద్యుత్ రంగ నిపుణులు తమ అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, అందిన అన్ని అభిప్రాయాలను అంశాల వారీగా పరిగణనలోకి తీసుకుని కమిషన్ తన ఉత్తర్వుల్లో సమాధానాలు ఇచ్చింది.

### నాలుగు నెలల తర్వాత వ్యాపార కార్యకలాపాలు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొత్త డిస్కం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ, సంయుక్త రక్షిత తాగునీటి పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ), ప్రత్యేక పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ పొందుతున్న మున్సిపల్ తాగునీటి కనెక్షన్లకు సేవలు అందిస్తుంది. ఈ ఉత్తర్వు తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత టీజీఆర్పీడీసీఎల్ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభమవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చట్టంలోని సెక్షన్ 131 ప్రకారం చట్టబద్ధమైన ట్రాన్స్ఫర్ స్కీమ్‌ను జారీ చేసిన తర్వాతే టీజీఆర్పీడీసీఎల్ లైసెన్స్ అమల్లోకి వస్తుంది.

### ఆస్తులు, అప్పులు బదిలీ

విద్యుత్ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ దాఖలు చేసిన దరఖాస్తులను కూడా కమిషన్ ఆమోదించింది. టీజీఆర్పీడీసీఎల్ కార్యకలాపాలు ప్రారంభమైన తేదీ నుంచి బదిలీ అయ్యే వినియోగదారుల



వర్గాలను ఈ రెండు డిస్కంల పరిధి నుంచి తొలగిస్తూ వాటి లైసెన్సులను సవరించింది. మిగతా వినియోగదారులకు సేవలు అందించే బాధ్యతలు, భౌగోళిక పరిధిలో ఎలాంటి మార్పు ఉండదు.

మార్పిడి ప్రక్రియ సజావుగా జరిగేలా కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 131 ప్రకారం ట్రాన్స్ఫర్ స్కీమ్ జారీ చేసి సంబంధిత ఆస్తులు, అప్పులు, వినియోగదారులను టీజీఆర్పీడీసీఎల్‌కు బదిలీ చేయాల్సి ఉంటుంది. అయితే 2027-28 టారిఫ్ ప్రతిపాదనలను ఈ ఏడాది నవంబర్ 30లోపు సమర్పించాలి. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ స్పష్టం చేసింది.

### ఇతర డిస్కంల మాదిరిగానే

రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. భవిష్యత్తులోనూ ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఈఆర్?సీ స్పష్టం చేసింది. వ్యక్తిగత వ్యవసాయ పంప్సెట్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కమిషన్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. టీజీఆర్?పీడీసీఎల్ కూడా ఇతర డిస్కంల మాదిరిగానే టారిఫ్, సేవా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, నివేదికల సమర్పణ తదితర అన్ని అంశాల్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి పర్యవేక్షణలో పనిచేస్తుంది. మార్పిడి ప్రక్రియను కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజాహిత దృష్ట్యా మరిన్ని ఆదేశాలు జారీ చేస్తుంది.

## ఆరుగురిని చంపిన నిందితుడిని అప్పగించాలని ఆందోళన

# రూ.2 లక్షల రివార్డు ప్రకటించిన పోలీసులు

ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృతుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలన్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.

### ప్రభుత్వం ఆదుకుంటుంది

పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్?కుమార్?ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఇచ్చినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ కేసులో ౹ా× రమేష్?ను సస్పెండ్? చేసినట్లు కలెక్టర్? తెలిపారు. దీంతోపాటు ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

### రూ.2 లక్షల రివార్డు

మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు 10 ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. రాజ్‌కుమార్ ఆచూకీ చెబితే రూ.2 లక్షలు ఇస్తామని పోలీసుల ప్రకటించారు. నిందితుడి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్న పోలీసులు రాజ్‌కుమార్ గురించి తెలిస్తే 8712665324కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆరుగురిని చంపి సెల్ఫ్ డ్రైవ్ రెంటల్ కారులో నిందితుడు పరారయ్యాడు. సాంకేతిక ఆధారాలు, సీసీ ఫుటేజ్, టోల్‌ప్లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు.

"షాబాద్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్?గా తీసుకుంది. ఈ విషయం తెలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి



దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. కేసు నమోదైన తర్వాత అధికారులు పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్?ఐని సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన వారికి చట్ట పరంగా శిక్షిస్తాం"- సి.నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆరుగురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

## ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై తెలంగాణ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఏబీవీపీ విమర్శించింది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న ఆలస్యాలను నిరసిస్తూ ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్టు ఏబీవీపీ ప్రకటించింది. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని రాంబాబు తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు విడుదల చేయకపోవడంతో రూ. 11 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, వేల మంది సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీలు, ప్రభుత్వం కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కేంద్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు మదూరి సందీప్ రావు, జూపల్లి దీపిక, ఆరిపెల్లి సుజిత్, బెల్లం కార్తీక్, వేల్పుల రాజ్‌కుమార్, గుగులోత్ నవీన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు హరీశ్‌రావు ఒక రక్షణ కవచం

-మొదటిపేజీ తరువాయి

చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావుపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్పటికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు.

### భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం

నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి

కన్నెపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం అవగాహన లేదని, వరద జలాలను ఎత్తిపోయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు అని అంటున్నారని ఆక్షేపించారు. ఇంజినీర్లను పిలిపించుకొని సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలని సూచించారు. భద్రాచలంకు ముంపు కాళేశ్వరంతో కాదు పోలవరంతో అన్నది రేవంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. పోలవరం గురించి మాట్లాడితే గురువుకు కోపం వస్తుందని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు.


### రైతులను ఇబ్బంది పెట్టవద్దు

సీఎం రేవంత్ రెడ్డి అతి తెలివితో సొంత ప్రాజెక్టులే నష్టమని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పరిజ్ఞానం ఉందా అని హరీశ్ రావును ముఖ్యమంత్రి అంటున్నారని మిడిమిడి జ్ఞానం ఎవరిదో అందరికీ అర్థం అవుతోందని వ్యాఖ్యనించారు. సీఎం వ్యవహారంతో దేవుళ్లే తల పట్టుకునే పరిస్థితి వచ్చిందన్న కేటీఆర్ అబద్ధాలు చెబితే రాముడికి కూడా కోపం వస్తుంది జాగ్రత్త అని సూచించారు. నీళ్లు ఎత్తిపోయాలని కోరిన వారా, రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న వారా, ఎవరు బుర్రతక్కువ వారో ప్రజలు చెప్పాలని కేటీఆర్ అడిగారు. 31 నెలలు అయినా హామీలు అమలు చేయలేని చేతగాని వ్యక్తిని ఏమనాలని ప్రశ్నించారు. దేవాదులలో కూడా పూర్తి సామర్థ్యంతో మోటార్లు నడపడం లేదన్న ఆయన బీఆర్ఎస్‌పై కోపం ఉంటే ఇష్టం వచ్చినట్లు తిట్టండి కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, వారి ఉసురు తీసుకోవద్దని అన్నారు. పంపులు ఆన్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ, సీఎం చరిత్రహీనుడిగా, రైతుద్రోహిగా మిగిలిపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ కక్షతో రుద్దుతున్న కరువు అని రైతుకు గుర్తించాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నీటి ఎత్తిపోత విషయంలో ప్రభుత్వ వ్యవహార శైలిపై నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారని, రెండు, మూడు రోజుల తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకుందామని అన్నారని కేటీఆర్ చెప్పారు.

### కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న 1400 కోట్లను అమరవీరులకు పంచాలన్న కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. తాను విన్న ప్రకారం ఇంకో పార్టీ గురించి మాట్లాడినట్లు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరైతే ప్రాణాలు తీశారో? ఉసురు పోసుకున్నారో? ఆ పార్టీ కాంగ్రెస్ ఖాతాలో 3000 కోట్లు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ముక్కు నేలకు రాసి చెంపలు వేసుకొని అమరులకు ఇచ్చి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నట్లు ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు




-మొదటిపేజీ తరువాయి

భారత్-2047లో సాంకేతికత పాత్ర' అనే సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. తెలంగాణలో నాలుగు ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. వచ్చే ఏడాది ముంబయి - అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రారంభం కానుందన్న ఆయన కొత్తగా మంజూరు చేసిన 7 బుల్లెట్ ట్రైన్ కారిడార్లలో తెలంగాణకే మూడు ఇచ్చినట్లు చెప్పారు.

### రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయింది

రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యింయూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే ఇచ్చిందని, మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామని తెలిపారు. సికింద్రాబాద్, నాంపల్లి, ఖాజీపేట రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. "అత్యధిక బుల్లెట్ రైళ్లు హైదరాబాద్- చెన్నై, హైదరాబాద్-అమరావతి, హైదరాబాద్- పూణె, హైదరాబాద్ - బెంగళూరు, బెంగళూరు- చెన్నై మార్గాల్లో రానున్నాయి. ఇలాంటి మార్పు మన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తుంది. ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో రైల్వే అభివృద్ధి బడ్జెట్‌ను విస్తృతంగా పెంచారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైల్వే బడ్జెట్ కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఉండేది. కానీ ఈరోజు ఒక్క తెలంగాణ రాష్ట్రానికే రూ.5,454 కోట్ల బడ్జెట్ లభిస్తోంది"

# సంపాదకీయం

## తెరపైకి మెన్ కమిషన్

ఇది అత్యంత బాధాకరమైన విషయం.. ఎందుకంటే జరుగుతున్న సంఘటనలు అలా ఉన్నాయి కాబట్టి. గతంలో ఎన్నడూ కూడా ఈ విధంగా లేదు.. ఇలాంటి సంఘటనలు జరగలేదు. కానీ ఇప్పుడు ఒక దాని తర్వాత ఒకటి చోటు చేసుకుంటున్నాయి. ఎలా ఉంటున్నాయి అంటే.. ఒకదాన్ని మించి మరొకటి ఉంటున్నాయి. పైగా భయాన్ని కలగజేస్తున్నాయి. జీవితంలో పెళ్లి అంటేనే వెన్నులో వణుకు పుట్టే విధంగా చేస్తున్నాయి.పూణేలో కేతన్ అగర్వాల్ ను అతనికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ చంపేసిన తర్వాత.. ఆ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఈ కేసు కు సంబంధించిన అనేక సంచలన నిజాలు ఒకదాని వెంట ఒకటి బయటపడుతున్న తర్వాత.. మనదేశంలో ఒక రకమైన చర్చ నడుస్తోంది. ఆ చర్చ ఏకంగా పార్లమెంట్ దాకా వెళ్ళింది. పైగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులు కూడా జరుగుతున్న పరిణామాలను చూసి భయపడుతున్నారు.దేశంలో ఒక వింత, విచిత్రమైన, మునుపెన్నడూ ఊహించని చర్చ మొదలైంది. ఇప్పటివరకు 'మగాడ్రా బుజ్జీ.. నీకేం తక్కువ?' అంటూ మీసాలు తిప్పిన పురుష పుంగవుల కోసం ప్రత్యేకంగా ఒక కమిషన్ కావాలంటూ రాజ్యసభ ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో పడేశారు. "జాతీయ మహిళా కమిషన్" తరహాలోనే, ఇకపై "జాతీయ పురుషుల కమిషన్" కూడా పెట్టాలని ఆయన డిమాండ్. ఈ బిల్లు బయటకొచ్చిందో లేదో.. పుణెలో జరిగిన కేతన్ అగర్వాల్ హత్య కేసు పుణ్యమా అని సోషల్ మీడియాలో 'మెన్ ఆర్ ఆల్సో హ్యూమన్స్' (మగాళ్లు కూడా మనుషులే) అనే ట్రెండ్ ఊపందుకుంది. కన్నీళ్లు పెడుతున్న 'కండల వీరులు' సమాజంలో మగాడంటే ఎప్పుడూ స్ట్రాంగ్‌గా ఉండాలి, ఏడవకూడదు.. భరించాలి అనే రూల్స్ ఉన్నాయి కదా! కానీ ఈ బిల్లు తెచ్చిన లెక్కలు చూస్తుంటే మగాళ్ల గుండెల్లో దాగున్న బాధలు హిమాలయాలంత ఉన్నట్టు కనిపిస్తోంది. ఇంట్లో భార్య చేతిలో లేదా బెల్లం ముక్క లాంటి అత్తగారి చేతిలో దెబ్బలు తిన్నా బయటకు చెప్పుకోలేక కుమిలిపోయే భర్తలు ఎందరో.. ఎక్స్ లోనో, పోలీస్ స్టేషన్ లోనో ఒక్క తప్పుడు కేసు పడితే.. కెరీర్ గోవిందా! విడాకులయ్యాక పిల్లల్ని చూడనివ్వకుండా కేవలం మెయింటెనెన్స్ డబ్బుల కోసం మాత్రమే వాడుకునే 'ఏటీఎం' మిషన్లుగా మగాళ్లు మారుతున్నారట. ఆఫీసు ఒత్తిళ్లు, సామాజిక అంచనాలు తట్టుకోలేక దేశంలో పురుషుల ఆత్మహత్యల శాతం రాకెట్‌లా దూసుకెళ్తుంటే.. "అయ్యో పాపం" అనే నాథుడే కరువయ్యాడని పురుషుల హక్కుల సంఘాలు గొంతు చించుకుంటున్నాయి. ఒకవేళ దేవుడు కరుణించి అంటే పార్లమెంట్ ఒప్పుకొని ఈ కమిషన్ ఏర్పాటైతే.. మగాళ్లకు ఒక 'సేఫ్ జోన్' దొరుకుతుంది. "మా ఆవిడ నన్ను రోజుకు పదిసార్లు తిడుతోంది సార్" అని ఏడ్చే భర్తలకు ఉచితంగా టిష్యూ పేపర్లు, మానసిక ధైర్యం ఇస్తారు. ఉచిత న్యాయ సహాయం కింద తప్పుడు కేసుల నుంచి ఎలా తప్పించుకోవాలో లాయర్లతో ఫ్రీగా సలహాలు ఇప్పిస్తారు. అలిగిన భర్తలకు, అత్తగారి వేధింపులకు గురయ్యే అల్లుళ్లకు ఇదొక పెద్ద దిక్కు అవుతుంది."మేమేదో మహిళల హక్కులను లాగేసుకుందామని చూడట్లేదు బాబోయ్! వాళ్ల చట్టాలు వాళ్లకుండనివ్వండి.. మాకు కనీసం ఒక చిన్న కంప్లైంట్ బాక్స్ అయినా ఇవ్వండి" అని బిల్లు ప్రతిపాదకులు చేతులు జోడించి మరీ చెప్తున్నారు. చట్టం అవుతుందా.. లేక చాయ్ బిస్కెట్ ముచ్చటవుతుందా? మన దేశ పార్లమెంట్ చరిత్ర చూస్తే 'ప్రైవేట్ మెంబర్ బిల్లులు' చట్టాలుగా మారడం అనేది.. లాటరీలో కోటి రూపాయలు తగలడం కంటే అరుదు. కాబట్టి ఈ బిల్లు రేపో మాపో చట్టం అయిపోయి, మగాళ్లందరికీ రక్షణ వచ్చేస్తుందని పగటి కలలు కనడం కాస్త అత్యాశే అవుతుంది. అయినప్పటికీ "మగాడికి కూడా మనసుంటుంది, వాడికీ కష్టాలొస్తాయి" అనే ఒక టాపిక్ మీద పార్లమెంట్ లో చర్చ జరగడమే ఒక పెద్ద అద్భుతం. మరి ఈ పురుషుల కమిషన్ ముచ్చట ఎంతవరకు వెళ్తుందో అధికార పక్షం దీనిపై ఎలాంటి 'పంచ్‌లు' వేస్తుందో చూడాలి. అంతవరకు.. ఆల్ ది బెస్ట్ మగాళ్లూ! మీ బాధలను వినడానికి కనీసం ఒక బిల్లు అయినా పుట్టుకొచ్చింది, సంతోషించండి.. ఇది పద్ధతి కాదు.. ఇది విధానం కాదు.. దీనికి పాడాలి చరమగీతం అన్నట్టుగా మాట్లాడుతు న్నారు. ఇటీవల కాలంలో మగవాళ్ళను ప్రియురాళ్లు, భార్యలు చంపేస్తున్న నేపథ్యంలో.. ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పెళ్లి చేసుకోవాలంటే మగవాళ్ళు భయపడిపోతున్నారు. అసలు ఇలా కూడా జరుగుతుందా.. ఇలా ప్రాణాలు తీస్తుంటే ఇక పెళ్లిళ్లు ఎందుకు చేసుకోవాలని మగవాళ్ళు ప్రశ్నిస్తున్నారు. ఒంటరి జీవితమే బాగుంటుందని.. ఒంటరిగా మిగిలిపోవడమే గొప్పగా ఉంటుందని భావిస్తున్నారు. మగవాళ్ళ బాధలు చూడలేక కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులూ స్పందిస్తున్నారు. తాజాగా అశోక్ కుమార్ అనే రాజ్యసభ సభ్యుడు పెద్దల సభలో కీలక వ్యాఖ్యలు చేశాడు. మగవాళ్ళ మీద రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని.. మగవాళ్ళను చంపేస్తున్నారని.. మగవాళ్ళ ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని.. చెబుతూ.. మగ వాళ్లకు కూడా కమిషన్ ఏర్పాటు చేయాలని.. ఆడవాళ్ళ నుంచి మగవారిని కాపాడాలని ఆయన సాక్షాత్తు పెద్దల సభలో వ్యాఖ్యానించడం విశేషం. అయితే ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల మెజారిటీ ప్రజల నుంచి సానుకూల ప్రకటన రావడం గమనార్హం.

# మనం భారతీయ పౌరులమేనా?




దేశంలోని ప్రజలకు ప్రభుత్వం ఇండియన్ సిటిజన్ కార్డులు జారీ చేయాలి. ఆ కార్డు ద్వారానే ఓటు హక్కును, పౌరసత్వ గుర్తింపును కలిగించాలి. లేకపోతే ప్రజలు తమ వద్ద ఉన్న వివిధ కార్డులను తాయెత్తుల్లా వేలాడదీసుకొని తిరగాల్సి వస్తుంది. చివరికి ఆ కార్డులన్నీ పౌరసత్వానికి సంబంధంలేని ప్లాస్టిక్ ముక్కలేనని పాలకులు చెప్తారు. డబ్బై తొమ్మిదేండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పుడు ప్రజలకు ఒక సమస్య వెంటాడుతున్నది. ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన పాలకులు జాతిని ఉద్దేశించి ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రసంగాలు ఇస్తుంటారు. ప్రజలందరినీ దేశంతో అనుసంధా నించేందుకు గాను, కోట్లాది రూపాయల వ్యయంతో జారీ చేసిన డిజిటల్ గుర్తింపు కార్డుల గురించి చెప్తూ ఉంటారు. కానీ నేడు ఆ గుర్తింపు అంశమే ప్రశ్నార్థకంగా మారింది.

ప్రస్తుతం దేశంలో పౌరుల వద్ద ఉన్న గుర్తింపు కార్డులు, ఆ పత్రాలు వర్షంలో కొట్టుకొనిపోయే చిత్తు కాగితాల వంటివనే భావన నెలకొన్నది. దేశవ్యాప్తంగా ఇప్పుడు ఇదే చర్చ తీవ్రరూపు దాల్చింది. వివరాల్లోకి వెళ్తే ఏడాది క్రితం బాంబే హైకోర్ట్ ఓ తీర్పు వెలువరించింది. చొరబాటుదారుడైన ఓ నిందితుడి బెయిల్‌ను తిరస్కరిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధార్, పాన్, ఓటర్ కార్డులకు, పౌరసత్వానికి సంబంధం లేదని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్ట్ కూడా ఆధార్ విషయంలో ఇలాంటి తీర్పునే వెలువరించింది. అప్పట్నుంచే దేశ ప్రజల్లో పౌరసత్వంపై ఒక ఆందోళన మొదలైంది. భారతీయులు అని గుర్తింపుగా చెప్పుకోవడానికి, ఏది ఆధారం అనే ప్రశ్న ప్రజలను వెంటాడుతున్నది. తాజాగా పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగశాఖ చేసిన ప్రకటన మరింత ఆందోళనకు కారణమైంది. పాస్‌పోర్ట్ కేవలం ప్రయాణపత్రం మాత్రమేనని, దానిని పౌరసత్వ గుర్తింపుగా పరిగణనలోకి తీసుకోలేమని విదేశాంగశాఖ తేల్చిచెప్పింది. ప్రభుత్వ ప్రకటనలో ఆంతర్యం, అంతరార్థం స్పష్టమవుతున్నది.

దేశంలో ప్రజలు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల వద్ద బారులుతీరి, బయోమెట్రిక్ వివరాలు సమర్పించి, పాస్‌పోర్ట్ పొందుతున్నారు. తాము భారతీయులుగా, దేశంలో తమకు ఓ స్థానం ఉందంటూ సగర్వంగా విదేశాలకు వెళ్తున్నారు. కానీ విదేశాంగశాఖ ప్రకటన చూస్తే, ఆ పాస్‌పోర్ట్ పౌరసత్వానికి గుర్తింపుగా పరిగణించలేమని చెప్తున్నారు. మరోవైపు ఆసక్తికరమైన అంశమేంటంటే భారత పౌరులకు పాస్‌పోర్ట్ జారీ చేస్తామని పాస్‌పోర్ట్ చట్టం పీఠికలో స్పష్టంగా పేర్కొని ఉన్నది. చట్టంలోని ప్రారంభ వ్యాఖ్యలు, చట్టం ఉద్దేశాన్ని తేల్చిచెప్పడం, నిర్వివాదాంశం. అయినప్పటికీ పౌరసత్వానికి పాస్‌పోర్ట్‌ను గుర్తింపుగా పరిగణించలేమని భారత పౌరులకు విదేశాంగశాఖ చెప్తున్నది. ఓ వైపు ఆధార్, పాన్ కార్డులు పౌరసత్వానికి గుర్తింపులు కాదని కోర్టులు చెప్పగా, దేశ ప్రజలు అత్యంత గొప్పదిగా భావించే పాస్‌పోర్ట్ కూడా ఆ ప్లాస్టిక్, డిజిటల్ టోకెన్లు, ఆధారాలకు సంబంధించిన డొల్ల పత్రాల కుప్పలా మారిపోయింది.

కేంద్ర ప్రభుత్వం వివిధ దేశాల రాజధానుల్లో రాయబార కార్యాలయంలో అధికారులను నియమించినప్పుడు, వారికి దౌత్య పాస్‌పోర్ట్‌లను జారీ చేస్తుంది. ఇందుకోసం వారి పాస్‌పోర్ట్‌లను ప్రాతిపదికగా పరిగణిస్తుంది. విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ పాస్‌పోర్ట్‌లను గుర్తింపు కార్డులుగా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి ఇతర పత్రాలను అడగవు. అంటే కేంద్రం ఆచరిస్తున్న విధానాలకు, చేస్తున్న ప్రకటనలకు మధ్య వైరుధ్యం కనిపిస్తున్నది.

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారు. భారతీయ పౌరులేనని నిరూపించుకోవడానికి ఓటర్ గుర్తింపు కార్డును ఆధారంగా సమర్పిస్తారు. అంతేకానీ ప్రత్యేకంగా పౌరసత్వ గుర్తింపు కార్డులను ఎవరూ అడగరు, వారు కూడా సమర్పించరు. మరి భారత పౌరసత్వానికి ఓటర్ గుర్తింపు కార్డ్, పాస్‌పోర్ట్ గుర్తింపు కార్డులు కావని చెప్తున్నారు. మరి ఎన్నికయిన ప్రజాప్రతినిధులు దేశం తరఫున మాట్లాడటానికి, చట్టాలను రూపొందించడానికి ఎలా అర్హులవుతారు? ప్రభుత్వం పాలకుల విషయంలో మాట్లాడకుండా పౌరుల నుంచి మాత్రం రుజువులు కోరుతున్నది. ప్రభుత్వం పౌరుల పట్ల అనుమానాస్పద దృష్టితో చూడటం సరికాదని విపక్ష నేతలు, విమర్శకులు మండిపడుతున్నారు. దేశ ప్రజలతో కేంద్రం ప్రమాదకరమైన ఆట ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఝుఎజుఝఅస్త్రఅం ఒ జుశ్రీవష్ఞిఆశీఅం

ఓటరు జాబితా సవరణ పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవు తున్నది. ఈ నేపథ్యంలో పౌరసత్వంపైనే ప్రశ్నలు వ్యక్తం చేయడం ద్వారా ప్రజల ప్రతిస్పందనను అడ్డుకొనేందుకు విదేశాంగశాఖ జోక్యం చేసుకొన్నట్టుగా కనిపిస్తున్నదని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు పౌరసత్వ గుర్తింపునకు సంబంధించిన ప్రకటన విదేశాంగశాఖ నుంచి కాకుండా, హోంశాఖ నుంచి వెలువడితే బాగుండేదని ప్రభుత్వంలోని కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఏది ఏమైనా పౌరసత్వానికి గుర్తింపు ఏది? ఈ గందరగోళం ఎందుకు? అని ప్రజలు మండిపడుతున్నారు.దేశంలో కేవలం 2.5 శాతం మంది మాత్రమే పాస్‌పోర్ట్‌లను కలిగి ఉన్నారు. మరోవైపు బయోమెట్రిక్ అనుసంధానంగా కేంద్రం జారీ చేసిన ఆధార్ కార్డుల కోసం రూ.12,000 కోట్లకు పైగా ఖర్చు చేసింది. ఇప్పుడు బ్యాంకింగ్, పన్నుల చెల్లింపు, ప్రయాణాలకు ఆధార్ తప్పనిసరి. అయినప్పటికీ పౌరసత్వం విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు, ఆధార్ వ్యవస్థ అసంబద్ధమైనదని కొట్టిపారేస్తున్నారు. మరోవైపు పదేండ్లకోసారి ప్రభుత్వం పౌరుల పట్టిక (సిటిజన్ ఆఫ్ రిజిస్టర్) 2011తర్వాత రూపొందించలేదు. ఎవరైనా భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు విదేశాల్లో ఉద్యోగానికి దరఖాస్తు చేస్తే వారి పాస్‌పోర్ట్ ప్రాతిపదికగా భారతీయులు అని నిర్ధారిస్తారు. మరి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమే పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి ప్రాతిపదికగా చూడలేమని అంటున్నది. ఇలాంటి నేపథ్యంలో విదేశాల్లోని అధికారులు, కంపెనీలు అదనపు పత్రాలను సమర్పించాల్సిందిగా భారతీయులను కోరే పరిస్థితి ఏర్పడవచ్చు. దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజల్లో అస్పష్టతను కలిగించడం కోసమే పౌరసత్వం అంశాన్ని పాలకులు తెరపైకి తెచ్చినట్టుగా కనిపిస్తున్నది. అయితే, ఈ సమస్యను పరిష్కరించాలి. అమెరికా, జర్మనీ తరహాలో పౌరసత్వ చట్టం కింద జాతీయత, ఓటు హక్కు కోసం ఒకే గుర్తింపు కార్డు జారీ చేయాలి. ఈ సమస్యను చాలా దేశాలు ఎప్పుడో పరిష్కరించుకొన్నాయి. భారత్‌లోనూ పౌరసత్వ గుర్తింపు కార్డు పట్ల పాలకులు దృష్టి పెట్టాలి. లేకపోతే ఇప్పటివరకు ఉన్న కార్డులను తాయెత్తుల్లా వేలాడదీసుకొన్నా ఉపయోగం లేదు. పత్రాలన్నీ చిత్తుకాగితాలతో సమానంగా భావించాల్సి ఉంటుంది. 79 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఎవరు పౌరులు? అనే ప్రశ్నకు సమాధానం లేదు. ప్రస్తుతానికి నేను ఓటర్‌ను, ఇక భవిష్యత్తు సంగతి తెలియదు.

# అనిశ్చితిలో వెలుగురేఖ



'బలవంతుడ నాకేమని...' అనుకుంటే దశాబ్దాల తరబడి అమెరికా నిర్మించుకుంటూ వస్తున్న పునాదులు కదిలిపోతాయని ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఇంకా జ్ఞానో దయం కాలేదు. నాటో శిఖరాగ్ర సదస్సుకు పోయి ఈసారి కాస్తంత స్నేహపూర్వకంగా మాట్లాడినా అటువైపునుంచి మునుపటి సాన్నిహిత్యం లేదని తుర్కియేలో ముగిసిన ఆ సదస్సు తీరుతెన్నులు చెబుతున్నాయి. అమెరికాతో ఇప్పటికీ సన్నిహిత సంబంధాలే ఉన్న మన దేశం సైతం ఆయన తరచు చేసే ప్రకటనల కారణంగా ఇబ్బంది పడుతోంది. హఠాత్తుగా 'ఇండో--పసిఫిక్' పేరు మారాక లోలోన అసంతృప్తి సరేసరి. ఈ నేపథ్యంలో ఇండో--పసిఫిక్ విషయంలో మన వైఖరిని తేటతెల్లం చేసేలా, మన చొరవను మరింత పెంచేలా ప్రధాని నరేంద్ర మోదీ ఇండొనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ఆరు రోజుల పర్యటన ఈ నెల 6న మొదలైంది. ఇప్పటికే ఇండొనేసియా, ఆస్ట్రేలియా పర్యటనలు పూర్తి చేసుకున్న మోదీ శుక్రవారం న్యూజిలాండ్ చేరుకున్నారు. అమెరికా, చైనాలతో... వాటి వైఖరులతో సంబంధం లేకుండా భద్రత, వాణిజ్యం తదితర రంగాల్లో భిన్న దేశాల సహకారం అవసరమని మన దేశం భావించబట్టే ఈ పర్యటన ఖరారైంది. ఈ మూడూ సాగరప్రాంత దేశాలు.

ఎప్పుడో 1992లోనే రూపుదిద్దుకున్న 'లుక్ ఈస్ట్' విధానానికి కొనసాగింపుగా మన దేశం 'మహాసాగర్' దార్శనికతను ప్రతి పాదించింది. పరస్పర సంపూర్ణ అభివృద్ధికి ప్రాంతాలవారీ భద్రత, సమగ్రవృద్ధి అవసరమన్నదిదాని సారాంశం. సాధారణ ఆర్థిక సంబంధాలు మొదలుకొని భారీ రక్షణ, ఇంధన భాగస్వామ్యం వరకూ అనేకం దీని పరిధిలోకొస్తాయి. ఆస్ట్రేలియాతో గురువారం కుదిరిన పౌర అణుశక్తి ఒప్పందం చరిత్రాత్మకమైనది. ఇదిగాక ఆధునిక సాంకేతికతలూ, రక్షణ, భద్రత సహకారం, సరఫరా గొలుసు మెరుగు పరచటం తదితరాలకు సంబంధించి మరో 18 ఒప్పందాలు కుదిరాయి.

పారిస్‌ఒప్పందం కింద స్వచ్ఛ ఇంధన లక్ష్యం సాధనకు మన అణు రియాక్టర్లకు నిరంతరాయంగా యురేనియం అవసరమవుతుంది. ప్రస్తుతం ఉన్న 7.7 గిగావాట్ల అణు విద్యుత్‌ను 2047కల్లా 100 గిగావాట్లకు పెంచాలని భారత్ నిర్దేశించుకుంది. ఇందుకోసం ప్రపంచ యురేనియం నిక్షేపాల్లో 28 శాతంగల ఆస్ట్రేలియాతో ఒప్పందం కుదరటం కీలక పరిణామం. ప్రపంచ పరిణామాల కారణంగా హఠాత్తుగా నిలిచిపోతున్న ఇంధన సరఫరా తీరును సరిదిద్దటానికి ఎల్‌ఎన్‌జీ, బొగ్గు, డీజిల్‌వంటి సంప్రదాయ ఇంధన వనరుల విషయంలో పరస్పరం సహకరించుకుంటూ ఇంధన భద్రతను బలోపేతం చేసుకోవాలని రెండు దేశాలూ నిర్ణయించుకున్నాయి. ఏనాటి నుంచో సాన్నిహిత్యంగల ఇండొనేసియాతో మరిన్ని రంగాల్లో సహకారానికి ఈ నెల 6నుంచి 8వరకూ వరసగా మూడురోజులపాటు కొనసాగిన పర్యటనలో ఒప్పందాలు కుదిరాయి. మన బ్రహ్మోస్, అస్త్ర క్షిపణుల్ని కొనుగోలు చేయటానికి ఇండొనేసియా ఒప్పందం కుదుర్చుకుంది. ఇరు దేశాలూ కలిసి ఇండొనేసియాలోని ఆచే, అండమాన్, నికోబార్ దీవుల్లో నౌకాశ్రయాలను నిర్మించటానికి కూడా అధినేతలిద్దరూ అంగీకరించారు. అలాగే హిందూ సముద్రం మొదలుకొని పసిఫిక్ మహాసముద్రంవరకూ పరస్పర సహకారంతో సముద్రజలాల్లో భద్రతను పెంచటానికి ఒప్పందం కుదిరింది. ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియాలతో ఉన్న సహకారానికి ఇండొనేసియా కూడా తోడుకావటం వల్ల ఇండో--పసిఫిక్‌లో పటిష్టమైన సమన్వయం ఏర్పడుతుంది. చైనాతో అంటకాగటానికిట్రంప్ ప్రయత్నిస్తున్న దశలో ఇది కీలక పరిణామం. నిరుడు మన దేశంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ పర్యటించినప్పుడు ద్వైపాక్షిక రక్షణ సహకార ఒప్పందం కుదిరింది. దాంతోపాటు మొన్న ఏప్రిల్‌లో రెండు దేశాలూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకున్నాయి. దీన్ని మున్ముందు మరింత విస్తృతపర్చుకోవటానికి ఇప్పటికే ఇరు దేశాలూ నిర్ణయించుకున్నాయి. కూటముల్లో చేరే విషయంలో న్యూజిలాండ్‌కు పెద్దగా ఆసక్తి లేదు. అయితే ప్రాంతీయ భద్రతను పెంపొందించుకోవటానికి భారత్, ఆస్ట్రేలియాలతో కలిసి పనిచేయాలని ఇప్పటికే నిర్ణయించుకుంది. మొత్తానికి మోదీ మూడు దేశాల పర్యటన ఇండో--పసిఫిక్‌లో భారత్ పలుకుబడిని మరింత పెంచుతుంది.

# ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

పరిశీలించిన తహసిల్దార్ ఇబ్రహీం

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని పశీజుగుల గ్రామంలో ఓ టరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కా ర్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ ఇబ్రహీం అన్నారు. గ్రామంలో కొనసా గుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్ర మాన్ని ఆయన పరిశీలించారు. ఓటర్ల నుంచి తీసుకుంటున్న వివరాలు దరఖా స్తుల నమోదు గుర్తింపు పత్రాల పరిశీలన తదితర అంశాలపై బూత్‌లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లనుద్దేశించి మాట్లా డారు. ఫారంలోని ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా చ దివి నింపాలని, పేరు లో తప్పుల్లేకుండా చూ సుకోవాలన్నారు. ఫారం స మర్పించిన అనంత రం అంగీకారపత్రం బూత్ లెవల్ అధికారు ల నుంచి పొందాలన్నా రు. ఓటరుకు ఏమైనా సందేహాలు ఉంటే బూ త్ లెవల్ అధికారులను సంప్రదించాలని, మొబై ల్ నెంబరు చిరునామా సక్రమంగా ఉండాలని, త ప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన అన్నారు. ఓటరు బూత్ లెవల్ అధికారులకు సరైన సమా చారం అందించడం ద్వారానే ఓటరు జాబితాలో పేరు ఉంటుందని ఆయన అన్నారు. ఒకే వ్యక్తికి సంబంధించి



విభిన్న వివరాలు ఇవ్వవద్దని ఫారం నింపే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఒకే వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా చూసుకోవాలని, తప్పు డు సమాచారంతో రెండు చోట్ల ఓటరుగా నమోదు చేసుకుంటే చట్టప రమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో, గిర్దవర్ అబ్దుల్ రావుఫ్, బిఎల్వోలు, సింగ పాకుల ఉష అశోక్, రాచ మల్ల అలివేలు, దారమోని గణేష్, వేణుగోపాల్ రవి నాయక్,శ్రీకాంత్, పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో 3డ4 వార్డ్ లలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి మంజూరైన దాదాపు 5 లక్షల రూపాయలతో సి సి రోడ్ వేయించడం జరిగింది అని సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సి సి రోడ్ వేయించడం జరిగింది అని గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కార్యక్రమంలో, తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు శేఖర్, భాగ్య-చెన్నయ్య, రమ్య-ప్రమోద్, మరియు గ్రామ నాయకులు జగన్మోహన్ రెడ్డి, రబ్బానీ, శ్రీను, రమేష్, జంగయ్య, మరియూ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# అత్యాధునిక వైద్య సేవలు పేదలకు అందుబాటులోకి రావాలి

స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై పోస్టాఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విహా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. తలకొండపల్లి మండలానికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణుడు డాక్టర్ వెంకటేష్ దంపతుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, సీఐ వెంకటేశ్వర్లతో కలిసి రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఓపీ, ఇన్‌పేషెంట్ వార్డులు, అత్యవసర చికిత్స విభాగం, ల్యాబ్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా నాణ్యమైన సేవలు, అందుబాటు ధరల్లో చికిత్స అందించడం ద్వారా ప్రజలకు తోడ్పడాలని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ 'విహా' మల్టీ



స్పెషాలిటీ ఆసుపత్రి ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, ఆమనగల్లు టౌన్, కాంగ్రెస్ అధ్యక్షులు శివలింగం, జిల్లా కార్యదర్శి మానయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, జగన్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డైరెక్టర్ శ్రీశైలం, ఎంగలి ప్రసాద్, మాజీ ఎంపీపీ అనిత, ఫరీద్, సురేష్,

## నిరుపేదలకు అండగా ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ సేవలు



సిమెంటు బస్తాలు అందజేసిన ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల చెన్నారం గ్రామపంచాయతీ నేతినూర్ రాములు తండ్రి పేరు లక్ష్మయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ కోటీశ్వర్ వార్డ్ సభ్యులు వెంకటేష్ దశరథ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా



మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జక్కుల రామచంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని వారి నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, ఆయన కుమారుడు శ్రీనివాస్ యాదవ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



ఎల్కలపల్లి పాఠశాలలో అవగాహన సదస్సు

అగ్నిధార న్యూస్,(పాలకుర్తి):

డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని స్కౌట్ మాస్టర్ రాజమౌళి పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శు క్రవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సును ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా యువత, విద్యార్థులను ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్యల్లో డ్రగ్స్ వినియోగం ఒకటిగా మారిందన్నారు. స్నేహితుల ఒత్తిడి, క్షణిక ఆనందం, తప్పుడు ప్రచారానికి లోనై మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మనిషి జీవితాన్ని నెమ్మదిగా నాశనం చేస్తాయని హెచ్చరించారు.

ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు పనితీరు దెబ్బతినడంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయని తెలిపారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు రేణుక, రాజేశం, రజిత, పరమేశ్వర్, స్కౌట్ మాస్టర్ రాజమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గురిగళ్ళ నరేష్ కుటుంబానికి పరామర్శ

అర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కడ్తాల్ గ్రామానికి చెందిన గురిగళ్ళ నరేష్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లపుడూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని తెలిపారు. పదవులు ఉన్నా, లేకున్నా ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గురిగళ్ల రామచంద్రయ్య,మంగళపల్లి నరసింహ, రాయికంటి సురేష్,రాజు,రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశ్ ఇండియా గ్లోరీస్--2026 అవార్డుకు మధు బావల్కర్ నామినేషన్

అగ్నిధార న్యూస్ ,ఆదిలాబాద్):



సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలందిస్తున్న ఆదిలాబాద్‌కు చెందిన కవి, రచయిత, సామాజిక సేవకుడు లిమధుకర్ జ్ఞానోబా కాంబ్లే (మధు బావల్కర్)లికు "రవీంద్రనాథ్ ఠాగూర్ స్వదేశ్ ఇండియా గ్లోరీస్ సన్మాన్--2026" అవార్డుకు నామినేషన్ లభించింది. స్వదేశ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ప్రదానం చేయనున్న ఈ గౌరవానికి ఆయనను నామినేట్ చేసినట్లు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సాహిత్య, సామాజిక రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ఈ నామినేషన్‌ను ప్రకటించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా మధు బావల్కర్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. సమాజోద్ధరణకు దోహదపడే సాహిత్య సృష్టి, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు మధు బావల్కర్‌కు అభినందనలు తెలియజేశారు.

## తాడిచెర్ల బొగ్గు బ్లాకుల కేటాయింపు చారిత్రాత్మకం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు భారీగా తరలిరావాలి

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపు

అగ్ని ధార న్యూస్,( రామగుండం):



తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు, కార్మికుల ఉపాధి భద్రతకు ఎంతో కీలకమని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రామగుండం రీజియన్‌కు విచ్చేయనున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, బీజేపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాకుల కేటాయింపుతో సింగరేణి సంస్థ మరింత బలోపేతం అవుతుందని, వేలాది మంది కార్మికుల ఉపాధికి దీర్ఘకాలిక భరోసా లభిస్తుందని అన్నారు. ఈ నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామానికి చెందిన వడ్త్తావత్ ఘుశీసి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొర్ర రాజేష్ ద్వారా తెలుసుకొని డోకూరి ప్రభాకర్ రెడ్డి రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్ వార్డు సభ్యులు వి శ్రీను నాయక్ వడతవత్ నర్సంగ్ నాయక్ మరియు తండా యూత్ కొర్ర శ్రీను, వి గోపాల్,కొర్ర హన్మ, వి గాసిరాం,పి నరేష్,కేతవత్ భాస్కర్ , కె జయేందర్,కె రాజు,కె గోపి,కె హరి, కె లక్ష్మణ్, పాల్గొన్నారు

## బధిర ఉద్యోగుల సేవాభావం, ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలి:

**కరీంనగర్ :** తెలంగాణ ఎన్జీవోల సంఘం అనుబంధ బధిర ఉద్యోగుల రాష్ట్ర సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్‌లోని టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వేగవంతం...

**మున్సిపల్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్**
**7వ వార్డులో ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,జూలై 11:(కమాన్ ప్రెస్ క్లబ్ న్యూస్)



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ-ఎస్ఐఆర్- 2026 అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 7వ వార్డులో ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పుల ప్రక్రియను అధికారులు, ప్రజాప్రతినిధులు వేగవంతం చేశారు. 7వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్ గత వారం రోజులుగా బూత్ స్థాయి అధికారులతో కలిసి వార్డులో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. ఓటరు జాబితాలో కొత్తగా పేర్ల నమోదు,చిరునామా మార్పులు,అభ్యంతరాల తొలగింపుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు ఫారమ్‌లను నింపడంలో ప్రజలకు సిబ్బంది ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఈ ప్రత్యేక నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు శనివారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహసిల్దార్ రాజయ్య 7వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్ వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం అధికారులతో కలిసి ఆమె ఇంటింటికీ తిరుగుతూ,ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వరూప మాట్లాడుతూ..... ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమైనది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026లో భాగంగా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,అర్హులైన ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేసుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలి. అని పిలుపునిచ్చారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడానికి జూలై 24ను గడువుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు రజిత,ఉమారాణి,వార్డు ఆఫీసర్ అశ్విత,వార్డునాయకులు కట్ల అన్వేష్,అనాజ్ ఈశ్వర్,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# లియాఫీ అండతో మృతుడి కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయం

**బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన**
**ఎల్ ఐ సి ఎజెంట్ నల్ల రాంగోపాల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన జక్కుల రామచంద్రయ్య యాదవ్ ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ-1964) హైదరాబాద్ డివిజన్ కౌన్సిల్ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. శనివారం కల్వకుర్తి లియాఫీ అధ్యక్షుడు, ఎల్ఐసీ ఏజెంట్ నల్ల రాంగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నల్ల రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత ఆరు దశాబ్దాలుగా ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమం కోసం లియాఫీ-1964 విశేష సేవలు అందిస్తోందన్నారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక చేయూత అందిస్తూ వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. జక్కుల రామచంద్రయ్య యాదవ్ కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో సంస్థ అండగా నిలవడం లియాఫీ సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ఈకార్యక్రమంలో, లియాఫీ కల్వకుర్తి ప్రధాన కార్యదర్శి లింగం తిరుపతయ్య, కోశాధికారి కొమ్మగొని మధు గౌడ్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య నాయక్, నాగయ్య నాయక్, వెంకటేష్, శ్రీను నాయక్, కొండల్ రెడ్డి, ఆనంద్ కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఉచిత కంటి పరీక్షలు చేయించుకుంటున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు





**పేద ప్రజలకు సహాయం చేయడం అదృష్టం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నిన్నటితో విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి పరీక్షల ప్రక్రియ ఈరోజుతో విజయ వంతంగా ముగిసిన ఐదు రోజుల కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ. 153 మంది పేషెంట్లకు కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి విజయవంతంగా కొనసాగిన కంటి వైద్య శిబిరం వివరాలు. 7,000 మందికిపైగా సందర్శించగా, 4,300 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, 2,800 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, 153 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయ వంతంగా ఆపరేషన్లు పూర్తి గ్రామీణ అన్ని వర్గాల ప్రజలకు కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల విశేష ఆదరణతో విజయ వంతంగా కొనసాగింది, ఈ శిబిరంలో వేలాది మంది ప్రజలు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోగా, అర్హులైన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, అలాగే కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న వారికి పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి, మందులు, తదుపరి వైద్య సేవలను కూడా అందిస్తున్నారు, ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు, ప్రజల విశ్వాసమే నాకు సేవ చేయడానికి మరింత ప్రేరణను ఇస్తోంది, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం, ఒక వ్యక్తికి కంటిచూపు రావడం అంటే ఒక కుటుంబంలో ఆనందాన్ని నింపినట్టే, భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం అని తెలిపారు, ఈ శిబిరంలో 191మంది కంటి శుక్లాల పేషెంట్లను సర్జరీలకు ఎంపిక చేయగా, వారిలో 38 మంది పేషెంట్లు సర్జరీల ప్రక్రియకు హాజరుకాలేక పోయారు, సర్జరీలకు హాజరైన 153 మందికి విజయవంతంగా సర్జరీలు పూర్తి చేయడం జరిగిందని, మండలంలోని అన్ని గ్రామాల నుండి శిబిరానికి విచ్చేసి సేవల్ని వినియోగించుకొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, కడ్తల్ మండలంలో, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 వ క్యాంప్ సెప్టెంబర్ నెలలో ప్రారంభం అవుతుందని, ఈ క్యాంప్ ఎవరైన వినియోగించుకోలేక ఉంటే వచ్చే క్యాంప్ కి హాజరవ్వొచ్చని పేర్కొన్నారు, అనంతరం శిబిరానికి విచ్చేసిన పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకు న్నారు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యున్నత వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం అభినందనీయం, వేలాది మంది ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నాం. అని ,ఇంత గొప్ప కార్యక్రమాలతో పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ లు సుధాకర్,రామకృష్ణ, రమేష్,శ్రీను నాయక్,దాస్ నాయక్, రమేష్ నాయక్,కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లు రమేష్ యాదవ్,ఆంజనేయులు, కుమార్,మాజీ ఎంపిపి పంతు నాయక్,మాజీ సర్పంచ్ లు నరేందర్ గౌడ్, రఘుపతి, శంకర్,వార్డు సభ్యులు భాస్కర్,జగన్, దస్రు,సీనియర్ నాయకులు మోహన్ నాయక్, పకీర,శ్రీను నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, శంకర నేత్రాలయ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలి



**ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

హన్మాస్ పల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం కడ్తాల్ మండలం హన్మస్ పల్లి గ్రామంలోనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కంబాలపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ జోగు వీరయ్య తో కలిసి హాజరై వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం వల్ల వారి ఇంట్లో సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు వెల్లువిరుస్తాయని ఎలాంటి ఆటంకాలు లేకుండా జీవితం సాఫీగా కొనసాగుతుందని అన్నారు. సకల శుభకార్యాల కోసం సత్యనారాయణ స్వామి అనుగ్రహం తప్పక కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నవమోహన్ గుప్తా, నాయకులు రమేష్, శివ, రామకృష్ణ, పోతుగంటి రామకృష్ణ, బోర రఘు, అశోక్, ప్రశాంత్, రాజు, మల్లేష్, రవి, రమేష్, మహేందర్, భజన మండలి సంఘం అధ్యక్షుడు బాచిరెడ్డి వెంకటరెడ్డి, బ్రహ్మం, సిద్ధిగారి సురేష్, అమృతం పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం, అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి స్లాబ్ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ఆధ్వర్యంలో స్టీల్, సిమెంట్‌ను అందజేశారు. రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సల్వాది వీరయ్య ఇంటి స్లాబ్ నిర్మాణానికి . స్టీల్ . సిమెంట్ అందజేయబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ, గృహ నిర్మాణం పూర్తయ్యేలా సహకరించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధగొని రమేష్ గౌడ్. వాడు సభ్యులు గోరంట్ల రమేష్ . బీఆర్ఎస్ నాయకులు కొప్పుల రవికుమార్ గౌడ్. కాలే మల్లేష్. గుణగంటి మహేష్. సల్వాది ప్రవీణ్. రేవల్లి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాల్లో ప్రజలకు అండగా ఉచిత తాగునీటి పంపిణీ



**అభినందుస్తున్న ప్రజలు ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ రమేష్ నాయక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని పలుగు తాండలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్ వెంటనే స్పందించి ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా స్వయంగా సహాయక చర్యలు చేపట్టారు. గత నాలుగు రోజులుగా ఆటోల ద్వారా సుమారు 10 వేల లీటర్ల తాగునీటిని ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేస్తూ గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. తాగునీటి సరఫరాను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి కుటుంబానికి నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవత రమేష్ నాయక్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ సరఫరా పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ప్రజల కష్టసమయంలో వెంటనే స్పందించి స్వంతంగా తాగునీటిని అందించడం సర్పంచ్ సేవాభావానికి నిదర్శనమని గ్రామస్థులు కొనియాడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ సర్పంచ్ నవత రమేష్ నాయక్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అధివరహా స్వామినీ దర్శించుకున్న సుడా చైర్మన్

అగ్నిధార న్యూస్ కమన్పూర్



కమాన్ పూర్ : మండల కేంద్రంలోని ఆదివరాహస్వామిని శనివారం కరీంనగర్ కి చెందిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ దామోదర్, ఈఓ కాంత రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు ఆలయ పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు

# శాశ్వత పరిష్కారానికే భూ రీ-సర్వే

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**భూ భారతి విజయవంతానికి భూ రీ-సర్వేనే కీలకం.**
**మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి.**
**రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు.**
**సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి.**
**భూ రీ-సర్వే, సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్.**






**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి, జూలై-11:**
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయంప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ,... తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.

సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ,... ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, సురేష్, ఏ.డి.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు..

ప్రతి రైతుకు, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది
గతేడాదితో పోలిస్తే రెట్టింపు యూరియా విక్రయాలు
54,805 మంది రైతులు ఇప్పటికే యూరియా కొనుగోలు
ఫెర్టిలైజర్ సప్లై యాప్‌తో పారదర్శక సరఫరా
స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక సహాయం



**మచిలీపట్నం:** జిల్లాలో యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు, ప్రతి మడికి, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియాను అందించే బాధ్యతను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన యూరియా లభ్యత, సరఫరా వ్యవస్థపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ఏడాది జూన్ నెలాఖరు నాటికి జిల్లాలో 4,732 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, ఈ ఏడాది అదే కాలానికి ఇప్పటికే 10,088 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 54,805 మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరానికి మించి ముందుగానే కొనుగోలు చేయకుండా, అందరికీ సమానంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ సప్లై యాప్‌ను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ అమలుకు రాష్ట్రంలో కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని చెప్పారు. కొత్త వ్యవస్థ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, వాటిని వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యూరియా సరఫరా ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, అప్పుడప్పుడు సర్వర్ నెమ్మదించడం వంటి స్వల్ప సమస్యలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు (హెల్ప్‌డెస్క్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల తరఫున యాప్‌లో బుకింగ్ చేయించే ఏర్పాట్లు చేశామని, రైతుల సొంత మొబైల్ లేదా అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా నమోదు చేసే అవకాశం కల్పించామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం లేదా నిరక్షరాస్యత కారణంగా ఏ రైతుకూ యూరియా అందక ఇబ్బంది పడిన ఘటన తమ దృష్టికి రాలేదన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి రామణి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ ,మాత శిశు సంరక్షణ ,అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు . బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరములు ఎడం ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని దీనివలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని ఆర్థిక అభివృద్ధి ,ఆరోగ్యం, విద్య సమానత్వం బాధ్యతయుతమైన జీవన విధానం చిన్న కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు,ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు, 2026 సంవత్సరానికి గాను దీని ప్రధాన థీమ్ యువత ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడం నేడు మరియు భవిష్యత్తు కోసం-- తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆరోగ్య సంరక్షణ మరియు సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి విద్యాసంస్థలు, మరియు స్వచ్ఛంద సంస్థలు, జనాభా నియంత్రణ మరియు వనరుల సద్వినియోగం పై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నాయి .అదేవిధంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ13-07-2026 నాడు నిర్వహించబోయే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించాలని సూచించారుకుటుంబ నియంత్రణ

## కమాన్‌పూర్‌లో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎస్ఐఆర్ పత్రాల నమోదు



**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్**
కమాన్‌పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలను నింపించి స్వీకరించారు. ఇంకా ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలు అందని ఓటర్లకు వాటిని పంపిణీ చేసి అవసరమైన వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. మండల తహసీల్దార్ వాసంతి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, బీఎల్ఓలు, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపి ణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై క్రమశిక్షణా చర్యలు

**బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్.**

**బద్వేలు :** 124-బద్వేల్ (ఎస్సి) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిగా సర్ -2026 కార్యక్రమంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించబడింది. అనగా, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయడం, 2002 నాటికి అర్హులైన వారి వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయించడం, అలాగే వాటిని బూత్ లెవెల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనబరచలేదు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా ఎన్నికల అధికారిడ జిల్లా కలెక్టర్, కడప పోలింగ్ కేంద్రం నెం. 265, యన్. రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టి, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అందువల్ల, అందరు బూత్ స్థాయి అధికారులకు తెలియజేయునదేమనగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి పై సంబంధిత నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

## నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం.. హరీష్ అన్నకే...!!



**సిద్దిపేట :** సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలసిన సందర్బం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది. ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్సర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు. హరీష్ రావు సిద్దిపేట ప్రజల కోసం చేస్తున్నసామాజిక సేవ లో భాగంగా ఉడతా సాయంగా నిలిచి భాగస్వామ్యం కావాలని తన ఆకాంక్ష అని రోహిత్ పేర్కొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఱఎవ వీశీఐబశ్రీఫ్ఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# నాదీ అదే బాట

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.

తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.



# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది.'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com